క్లుప్తంగా

జేసీ ఆకస్మిక తనిఖీ

అల్లూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జేసీ కూర్మనాథ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శీనానాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీ సైమన్ బాబు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ఎమ్మెల్యేల సందర్శన

ఆత్మకూరు : పట్టణంలోని జిల్లా ప్రభుత్వాస్పత్రిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నంతో వసతులు, సిబ్బంది గురించి ఆరాతీశారు. అనంతరం భోజనశాల కోసం నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. ఆర్‌ఎంఓ డాక్టర్ ఉషాసుందరి, కమిషనర్ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నేతలు ఆనం దొరెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, వినయ్‌కుమార్ రెడ్డి, ప్రసాద్, ముజీబ్, జమీర్ పాల్గొన్నారు.

• **అల్లూరు :** అల్లూరు ప్రభుత్వాస్పత్రిని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 13 మంది డాక్టర్లు, సిబ్బంది ఉన్నారని, ఓపీ కూడా పెరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఆస్పత్రిలో రెండో అంతస్తును కూడా పూర్తి చేసి పది రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. అనంతరం రోగులతో మాట్లాడారు. అనంతరం బొచ్చు అమర ట్రస్టు ద్వారా దాదాపు రూ.లక్ష విలువ చేసే ఫిజియోథెరపీ పరికరాలను ఆస్పత్రికి అందజేయగా, వాటిని ఎమ్మెల్యే రామిరెడ్డి పరిశీలించారు.

నిబంధనలు పాటించాల్సిందే

• డీఎస్పీ కోటారెడ్డి

ఆత్మకూరు : జలాశయాల్లో జూలై 1 నుంచి రెండు నెలల పాటు చేపలవేటను ప్రభుత్వం నిషేధించిందని, ఈ మేరకు మత్స్యకారులు నిబంధనలు తప్పక పాటించాలని ఆత్మకూరు డీఎస్పీ ఎన్.కోటారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమశిల జలాశయంలో మత్స్యకారులతో మాట్లాడారు. చేపల వృద్ధి కోసం ప్రభుత్వం నిర్ణయించిన వేట నిషేధ నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. అనంతసాగరం ఎస్సై సంతోష్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

వలంటీర్ల వ్యవస్థ ఆదర్శం

ఉదయగిరి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్పి యస్దాని, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్ అన్నారు. ఉదయగిరిలో వారు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వలంటీర్లపై పవన్ విమర్శలు సిగ్గుచేటన్నారు. వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

పాఠశాల మరమ్మతులకు వినతి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు) : ఆత్మకూరు మండలం కరటంపాడులో బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ భవనం మరమ్మతులకు రూ.10 లక్షల నిధులను మంజూరు చేయించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణయాదవ్, బీసీ సంఘ నేతలు ఉన్నారు.

భర్త మోసం చేశాడని..

కలిగిరి : తనకు తెలియకుండా భర్త మరో వివాహం చేసుకున్నాడని ఓ వివాహిత రెండో వివాహం చేసుకున్న మహిళ ఇంటి వద్ద ఆందోళన చేసింది. ఈ ఘటన కృష్ణారెడ్డిపాళెం పంచాయతీ నడిమిమాదిగపాళెంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏఎస్‌పేట మండలం వేల్పులగుంటకు చెందిన చిన్నయ్య, శాంతమ్మల కుమార్తె లక్ష్మికి ఏడేళ్ల క్రితం చెన్నైకి చెందిన దొరబాబుతో వివాహం జరిగింది. రెండేళ్లుగా వారి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తన భర్త మరో మహిళను రహస్యంగా వివాహం చేసుకున్నాడని, తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ వాపోయింది.

ఇంటింటికీ తాగునీరు

ఉదయగిరి : జల్‌జీవన్ మిషన్ ద్వారా పట్టణంలో ప్రతి ఇంటికీ కుళాయి సౌకర్యం కల్పించి తాగునీరు సరఫరా చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్ అన్నారు. పట్టణంలో బోరు, పైప్‌లైన్ ఏర్పాటుకు ఆయన మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.89 లక్షలతో తాగునీటి అవసరాలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

2,000 కి.మీ.కు చేరుకున్న లోకేశ్ పాదయాత్ర

కావలి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర మంగళవారం కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామం వద్దకు 2,000 కిలోమీటర్ల మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెండు వేల కి.మీ.కు చేరుకున్నందుకు గుర్తుగా కొత్తపల్లిలో ఆక్వారైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించినట్లు వెల్లడించారు. కావలి మండలం సిరిపురం క్రాస్‌రోడ్డు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్రను ప్రారంభించిన లోకేశ్ కొత్తపల్లి గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆత్మకూరు : అర్జీదారుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



అల్లూరు : సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



దుత్తలూరు : సర్టిఫికెట్లు అందుకున్న వారితో మేకపాటి రాజారెడ్డి

‘జగనన్న సురక్ష’తో పేదలకు మేలు

• సచివాలయాల పరిధిలో ధ్రువీకరణ పత్రాల అందజేత

ఆత్మకూరు : ‘జగనన్న సురక్ష’ కార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 5, 12, 13, 14 వార్డు సచివాలయాలకు సంబంధించి జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. గతంలో ‘జగనన్నకు చెబుదాం’ కార్యక్రమాన్ని నిర్వహించి 63 వేలకుపైగా సమస్యలను పరిష్కరించారని, ఇప్పుడు జగనన్న సురక్షతో గత వారం రోజుల్లో 868 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. కమిషనర్ డి.నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తిరుపతమ్మ, రాధికారెడ్డి, ఎం.రాజశేఖర్, రమాదేవి, నౌషాద్‌బేగం, పార్టీ నేతలు ఎస్.వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్, చేజర్ల నేతలు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సురేష్ యాదవ్, ఎస్.ప్రతాప్ పాల్గొన్నారు.

ప్రజలే బుద్ధి చెప్పాలి

దుత్తలూరు : ఎన్నో సేవలందిస్తున్న వలంటీర్లను అవమానపరిచేలా మాట్లాడిన వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. దుత్తలూరు బిట్–1 సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొని, అర్జీదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలంటీర్లను అవమానకరంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు.

గడప గడపకు..

దుత్తలూరు బిట్–2 సచివాలయ పరిధిలోని కట్టకిందపల్లి హరిజనకాలనీ, ఏసీ కాలనీ, కట్టకిందపల్లి, కమ్మవారిపాళెం, ముత్తరాశిపల్లి, రాఘవరెడ్డిపల్లి గ్రామాల్లో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని రాజారెడ్డి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌ను అందించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, జెడ్పీటీసీ లక్ష్మీకాంతమ్మ, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, సర్పంచ్ సుబ్బమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీహరి నాయుడు, పార్టీ నేతలు వాసుదేవరెడ్డి, కొండారెడ్డి, రంగయ్యనాయుడు, గిరి, మధు, కొండారెడ్డి, మురళి, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత సేవలు

అల్లూరు : ‘జగనన్న సురక్ష’ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివిధ రకాల ఉచిత సేవలు అందుతున్నాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. అల్లూరు మండల పరిధిలోని ఇందుపూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత కోడూరు సాదిక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘జగనన్న సురక్ష’ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎంపీడీఓ శ్రీదేవి, సర్పంచ్ రెహానాబేగం, ఎంపీటీసీ సుజాత, పార్టీ నేతలు డి.కృష్ణారెడ్డి, ఎస్.సాయికుమార్, బి.రమేష్, పవన్‌రెడ్డి, డి.మల్లి, కె.హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

• **చేజర్ల :** మండలంలోని ఏటూరు సచివాలయంలో తహసీల్దార్ వి.రామ్మోహన్, ఎంపీడీఓ ఎస్.కరీముల్లా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈఓపీఆర్డీ రామయ్య, వైకేపీ ఏపీఎం చీర్ల సుజన, సర్పంచ్ నాగభూషణమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు రఘు రామిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

• అనంతసాగరం మండలంలోని పాతాళపల్లి, కామిరెడ్డిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ మధుసూదన్‌రావు అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బిజివేముల ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ అంకిరెడ్డి, సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, సర్పంచ్ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, రమణయ్య, పార్టీ నేత పెంచలయ్య పాల్గొన్నారు.

• **ఉదయగిరి :** మండలంలోని గుడినరవ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ సభ్యుడు మోది రామాంజనేయులు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఎంపీడీఓ మల్లికార్జున, మాజీ సర్పంచ్‌లు సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, పార్టీ నేత మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

• **అనుమసముద్రంపేట :** మండలంలోని చౌటభీమవరంలో ‘జగనన్న సురక్ష’ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏవీ రమణరావు, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ లక్ష్మీనరసయ్య, వైఎస్సార్‌సీపీ నేత తిరుమల, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

• **ఆత్మకూరురూరల్(మర్రిపాడు) :** మర్రిపాడు మండలం సింగనపల్లి, పొంగూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొన్నారు.

• **ఆత్మకూరురూరల్ :** మండలంలోని రామస్వామిపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దార్ లక్ష్మీనరసింహం, సర్పంచ్ రమణమ్మ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

• **సంగం :** మండలంలోని సిద్దీపురం సచివాలయంలో తహసీల్దార్ అశోక్, ఎంపీడీఓ గోపీల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. సర్పంచ్‌లు ప్రసూన, ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత బాలచంద్రారెడ్డి చేతులమీదుగా ధ్రువీకరణ పత్రాలను అందించారు. దాదాపు 680 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశామని ఎంపీడీఓ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఇరిగేషన్ ఏఈ కృష్ణ పాల్గొన్నారు.

• **జలదంకి :** మండలంలోని సోమవరప్పాడు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఎంపీడీఓ శ్రీధర్‌బాబు ధ్రువీకరణ పత్రాలను అందించారు. సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

• **వరికుంటపాడు :** మండలంలోని గణేశ్వరపురంలో సర్పంచ్ తిరుపతయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలోని 355 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం అధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించారు. అవసరమైన వారికి కాలనీలు మంజూరు చేస్తామని హౌసింగ్ డీఈ రామకృష్ణ తెలిపారు. విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ విజయభాస్కర్ చెప్పారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, పంచాయతీ కార్యదర్శి అమీర్ పాల్గొన్నారు.

• **కొండాపురం :** మండలంలోని తూర్పుయర్రబల్లి సచివాలయ పరిధిలో తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీపీ బి.అనూరాధ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఈఓపీఆర్డీ శేషసాయి, సర్పంచ్ ఏసమ్మ, వైఎస్సార్‌సీపీ నేత చంద్ర పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు) : సంక్షేమ పథకాల అమలులో కొందరు అధికారులు అలసత్వం వహిస్తున్నారని, పనితీరు మారకుంటే చర్యలు తప్పవని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హెచ్చరించారు. మర్రిపాడు మండలం డీసీపల్లి పరిధిలోని ఖాన్‌సాహెబ్‌పేట, కోనసముద్రం గ్రామాల్లో మంగళవారం ఆయన ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహించారు. ఖాన్‌సాహెబ్‌పేటలో లైన్‌మెన్ శివారెడ్డి కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని గ్రామస్తులు ఎమ్మెల్యేకు చెప్పారు. దీంతో ఆయన విద్యుత్‌శాఖ డీఈ జనార్దన్‌కు ఫోన్ చేసి శివారెడ్డి తీరుపై ప్రశ్నించారు. బుధవారం తనను కలిసి సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కోనసముద్రం చెరువుకు అధికారికంగా సోమశిల జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. తన భార్య మాధవి ఆరోగ్యం కోసం రూ.25 లక్షలు అప్పు చేశానని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని భర్త వెంకటరమణ ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మహిళలను కోరారు. ఈ సందర్భంగా అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, సర్పంచ్ సుప్రజ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ దొరసానమ్మ, పార్టీ నేతలు శ్రీనివాసులు, కన్నయ్యనాయుడు, చెన్నకృష్ణారెడ్డి, సురేంద్రరెడ్డి, నరసారెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.



లైన్‌మెన్ తీరుపై ఆరాతీస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ప్రజా బలంతో రెండుసార్లు గెలిచా

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: ‘టీడీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. ప్రజా బలంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నన్ను దుర్భాషలాడితే ప్రజలు మిమ్మల్ని క్షమించరు. 2024 ఎన్నికల్లో మీకు ఖచ్చితంగా గుణపాఠం చెబుతారు.’ అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. అల్లూరు మండల పరిధిలోని నార్త్ మోపూర్ గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి బుక్‌లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. తాము నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమానికి వచ్చే జనాలు కూడా ఆ యాత్రకు రాని పరిస్థితిని అందరూ చూశారన్నారు. కావలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు స్థానికులు రావడం లేదని ఒంగోలు, కందుకూరు, ఉదయగిరి ప్రాంతాల్లోని వారికి డబ్బులిచ్చి వాహనాల్లో తరలించారన్నారు. లోకేశ్ మాటలు వినలేక సభ మధ్యలోనే జనాలు వెనుదిరిగినట్లు చెప్పారు. సభను కూడా రద్దీగా ఉండే ట్రంక్‌రోడ్డులో పెట్టారని, ఇరువైపులా ఫ్లెక్సీలు కట్టారన్నారు. డ్రోన్ కెమెరాలతో షూట్ చేసి ఎక్కువమంది వచ్చారని చూపించే ప్రయత్నం చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మల భాస్కర్, మధురెడ్డి, వెంకటేశ్వర్లు, గుణపాటి గోపాల్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

పాలనపై పవన్‌కు అవగాహన శూన్యం

కలిగిరి: ‘జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు పాలనపై అవగాహన శూన్యం. గ్రామాల్లో అంకితభావంతో సేవలు చేసే వలంటీర్లపై పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం.’ అని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగసముద్రం గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల వల్ల కులమత, రాజకీయ పార్టీలకతీతంగా పథకాలు అందుతున్నాయన్నారు. ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి, ఎంపీపీ శిరీష, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు రాగయ్య, సచివాలయం కన్వీనర్లు హజరత్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



నాగసముద్రంలో సర్టిఫికెట్ అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చేజర్ల(సోమశిల): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన అనంతసాగరం మండలం శంకరనగర్ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసుల వివరాల మేరకు.. గడ్డం నాగేశ్వరరావు(45), రాగయ్యలు బండారుపల్లి నుంచి రేవూరుకు బైక్‌పై వచ్చారు. తిరిగి వెళ్లే క్రమంలో శంకరనగర్‌కు సమీపంలో ఆగున్న లారీని ఢీకొట్టారు. దీంతో నాగేశ్వరరావు మృతిచెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు.

కళ్యాణ్.. వారి గురించి నీకేం తెలుసు?



నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, వలంటీర్లు

• ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు : ‘కరోనా కాలంలో వలంటీర్లు ప్రాణాలకు తెగించి ఇంటింటికీ తిరిగి సేవలందించారు. వేరే రాష్ట్రంలో ఉంటూ చుట్టపుచూపుగా ఇక్కడికొచ్చే నీకు వారి గురించి ఏం తెలుసు.’ అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశ్నించారు. ఆత్మకూరులో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. వలంటీర్ల గురించి పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని సంస్కారాన్ని నిరూపిస్తోందన్నారు. నేషనల్ క్రైం బ్యూరో రాష్ట్రంలో అమ్మాయిల మిస్సింగ్‌పై నాకు సమాచారం ఇచ్చారని చెప్పుకోవడంతో ఆయన ఓ గ్యాస్ మాస్టర్ అని ప్రజలకు అర్థమైందన్నారు. ఏ ఆధారాలతో మాట్లాడావని ప్రశ్నించారు. అసలు హ్యూమన్ ట్రాఫికింగ్ అంటే పవన్‌కు తెలుసా.. మహిళను బయటికి తీసుకెళ్లి అమ్మివేయడాన్ని అలా అంటారని చెప్పారు. దమ్ముంటే వలంటీర్ వ్యవస్థను ఎత్తేస్తామని ప్రకటించి ఎన్నికలకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేశారు.

వలంటీర్ల ఆగ్రహం

పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ వలంటీర్లు మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. వారికి స్థానిక ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మద్దతు ఇచ్చారు. పలువురు వలంటీర్లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎక్కడ పర్యటించినా ఆయా ప్రాంత వలంటీర్లు ఆయనకు వ్యతిరేకంగా బొటనవేలు కిందకు చూపించి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి తొక్కి తమ కోపాన్ని వ్యక్తం చేశారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటాల దహనం

చేజర్ల: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మాముడూరు సచివాలయ పరిధిలో సర్పంచ్ దాచూరు చిన్నయ్య ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను దహనం చేశారు. వలంటీర్ల సేవలు జనాల మధ్యకు వచ్చి చూస్తే తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

• అనంతసాగరం బొమ్మవరం సచివాలయ పరిధిలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దేశం అంతా కొనియాడుతున్న వలంటీర్ వ్యవస్థను పవన్ కించపరచేలా మాట్లాడడం తగదని సర్పంచ్ లక్ష్మీదేవి అన్నారు.

• **ఉదయగిరి:** పట్టణంలో వలంటీర్లు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



చేజర్ల: మాముడూరులో..



అనంతసాగరం మండలం బొమ్మవరంలో..



పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని చెప్పులతో కొడుతున్న వలంటీర్లు